క్లుప్తంగా

అభినందనీయం



బయ్యారం: మారుమూల ప్రాంతంలో విద్యనభ్యసిస్తున్న పేద విద్యార్థులకు సహాయం చేయటం అభినందనీయమని జెడ్పీ చైర్‌పర్సన్ బిందు అన్నారు. మండలంలోని కొత్తగూడెం ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులకు ఎన్ఆర్ఐ డాక్టర్ గోరంట్ల వాసుబాబు బోధన, అభ్యసన సామగ్రిని ఉచితంగా అందించారు. కార్యక్రమంలో రాష్ట్ర సమాచార హక్కు చట్టం కమిషనర్ శంకర్‌నాయక్, ఎంపీపీ మౌనిక, వైస్ ఎంపీపీ గణేష్, సర్పంచ్ వెంకటరమణ, టీఎస్‌టీటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మణ్‌నాయక్, హెచ్‌ఎం రవీందర్‌నాయక్, లైవ్ రాష్ట్ర అధ్యక్షుడు రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

పరీక్ష ప్యాడ్ల పంపిణీ

మరిపెడ రూరల్: మండలంలోని గిరిపురం క్రాస్ రోడ్డు కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయంలోని 35 మంది విద్యార్థినులకు సర్పంచ్ జనార్దన్ తన సొంత ఖర్చులతో పరీక్ష ప్యాడ్లు శనివారం అందజేశాడు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సీహెచ్ మాధవ, అధ్యాపకులు శ్రీలత, ఉపేంద్ర, సావిత్రి పాల్గొన్నారు.

కేసముద్రం: మండల కేంద్రంలోని గిరిజన గురుకుల బాలికల పాఠశాలలో 80మంది పదో తరగతి విద్యార్థులకు శనివారం సర్పంచ్ శ్రీనివాస్ పరీక్ష ప్యాడ్లు అందజేశాడు.

ఉత్తమ ఫలితాలతో మంచి భవిష్యత్



మహబూబాబాద్ రూరల్: సక్సెస్ అనేది ఊరికే రాదని ఎన్నో కష్టాలు, బాధలను ఎదుర్కొన్నప్పుడు మాత్రమే మనకు సొంతమవుతుందని మాధవాపురం జెడ్పీ హైస్కూల్ హెచ్‌ఎం సంకా భద్రినారాయణ అన్నారు. మహబూబాబాద్ మండలంలోని మాధవాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం పదో తరగతి విద్యార్థులకు ఘనంగా వీడ్కోలు పలికారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు స్నేహలత, సుజాత, రవీందర్, శేఖర్, నాగరాణి, దుర్గయ్య, విద్యార్థులు పాల్గొన్నారు.

రూ.10,116ల విరాళం

కేసముద్రం: మండలంలోని కాట్రపల్లి గ్రామంలో జరగనున్న బొడ్రాయి పునఃప్రతిష్ఠాపనకుగాను, శనివారం మండల కేంద్రంలో గోపా డివిజన్ అధ్యక్షుడు చిలువేరు సమ్మయ్యగౌడ్ రూ.10,116 విరాళాన్ని గ్రామపెద్దలకు అందజేశాడు. రైతుబంధు సమితి మండల కోఆర్డినేటర్ ప్రవీణ్‌కుమార్, సూరయ్య పాల్గొన్నారు.

నష్టపరిహారం అందజేత

తొర్రూరు: నాసిరకం ఆడమగ మొక్కజొన్న విత్తనాలు రైతులకు అంటగట్టిన కంపెనీ నుంచి రైతులకు నష్ట పరిహారం అందింది. కంకికి గింజ పట్టని మొక్కజొన్న విత్తనాలు తమకు అందించిన శ్రీకర్ కంపెనీపై చర్యలు తీసుకోవాలని కోరుతూ తాజాగా జిల్లా వినియోగదారుల సమాచార కేంద్రం ఇన్‌చార్జ్ వింజమూరి సుధాకర్‌కు నర్సింహులపేట మండలానికి చెందిన రైతులు ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే. శనివారం డివిజన్ కేంద్రంలో కంపెనీ ప్రతినిధులతో డీసీఐసీ ఇన్‌చార్జ్ మాట్లాడి రైతులకు రూ.8.50 లక్షల పరిహారం ఇప్పించాడు.

రవాణా భత్యం..

కురవి: సీరోలు మండల కేంద్రంతోపాటు కాంపల్లి జెడ్పీ హైస్కూల్స్‌కు చెందిన ఎస్సెస్సీ విద్యార్థులకు రవాణా ఖర్చుల కోసం రిటైర్డ్ ఐఏఎస్ అధికారి తేజావత్ రాంచంద్రునాయక్ రూ.28,500 పంపించగా, శనివారం ఆయన సోదరుడు రాంకిషన్ పంపిణీ చేశాడు. కాంపల్లి జెడ్పీ హైస్కూల్‌లో ఒక్కో విద్యార్థికి రూ.3వందల చొప్పున అందజేశాడు. హెచ్‌ఎంలు లక్ష్మీనారాయణ, అనిత పాల్గొన్నారు.

ఉపాధికి ఊతం..

- కుట్టు శిక్షణతో ఉపాధి
- ఉత్సాహంగా నేర్చుకుంటున్న మహిళలు
- ఆర్థిక స్వావలంబనకు పెద్దపీట

పెద్దవంగర: మహిళలు ఆర్థిక స్వావలంబన సాధనకు ఎన్నెన్నో ఉపాధి మార్గాలు ఉన్నాయి. వాటన్నింటిని సద్వినియోగం చేసుకొని ముందుకెళ్తే మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకుంటారు. ఇందులో భాగంగా శ్రీనిధి, సెర్ప్ (గ్రామీణా పేదరిక నిర్మూలన సంస్థ) ద్వారా మహిళలకు ఉచిత కుట్టు శిక్షణ ఇవ్వడానికి మండల కేంద్రంతోపాటు చిట్యాల గ్రామంలో రైతువేదికలో కుట్టు శిక్షణ కేంద్రాలను ఏర్పాటు చేసింది. 50మంది మహిళలకు ఒక గ్రూప్ చొప్పున శిక్షణ రెండు కేంద్రాల్లో కలిపి 100 మంది శిక్షణ పొందుతున్నారు. ఇందు కోసం ఒక కేంద్రానికి ఒకరు చొప్పున రెండు కేంద్రాల్లో ఇద్దరు శిక్షణ ఇచ్చేందుకు మహిళలను(ట్రినర్లు) నియమించారు. సుమారు వారు నెలకు 100 మంది మహిళలకు శిక్షణ ఇస్తున్నారు.

శిక్షణ కాలంలో మధ్యాహ్న భోజనం

ఉచిత కుట్టులో శిక్షణ పొందిన మహిళలు వారి నైపుణ్యాలు ఉపాధికి ఊతం అందించేలా ఉన్నాయని ధీమా వ్యక్తం చేస్తున్నారు. ట్రినర్లు 30రోజులుగా మహిళలకు బ్లౌజ్, పంజాబీ డ్రెస్సులు, ఫ్రాక్, లాంగ్ ఫ్రాక్, షర్ట్స్, ప్యాంట్స్, చున్నీలు, స్కూల్ యూనిఫాంలపై శిక్షణ ఇచ్చారు. శిక్షణ కాలంలో మహిళలకు మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేశారు. కుట్టు శిక్షణ పూర్తి అయిన మహిళలకు కుట్టు మిషన్లు అందజేస్తున్నారు. సెర్ప్ నుంచి రూ.10వేలు, శ్రీనిధి నుంచి రూ.7వేలు వెచ్చించి ఇకరిపై రూ.17వేలు వెచ్చిస్తూ శిక్షణ ఇస్తున్నారు. ఉచిత కుట్టు శిక్షణ శిబిరం మహిళ సాధికారితకు ఎంతో తోడ్పాటు కానున్నందని శిక్షణ పొందిన మహిళలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



చిట్యాలలో ఉచిత కుట్టు శిక్షణ తీసుకుంటున్న మహిళలు

శిక్షణ చాలా బాగుంది..



ఉచిత కుట్టు శిక్షణ చాలా బాగుంది. నేను డిగ్రీ పూర్తి చేశాను. నా పెళ్లై నాలుగేళ్లవుతుంది. ఇంట్లో ఖాళీగా కూర్చోవడం కంటే ఏదైన నేర్చుకోవాలనే సంకల్పంతో ఇక్కడికి వచ్చి కుట్టు శిక్షణ నేర్చుకుంటున్నాను. ఉద్యోగం లేకున్న స్వయం ఉపాధి పొందవచ్చు. - ఉమ, గృహిణి, చిన్నవంగర

రెండో బ్యాచ్ ప్రారంభిస్తాం..



శ్రీనిధి, సెర్ప్ సహకారంతో ఉచిత కుట్టు శిక్షణ మొదటి దశ పూర్తి అయ్యింది. రెండో బ్యాచ్‌ను త్వరలో ప్రారంభిస్తాం. మహిళలను ఆర్థికంగా అభివృద్ధి పథంలోకి తీసుకరావడానికి శిక్షణ ఎంతో తోడ్పాటు నిస్తుంది. మహిళలు శ్రద్ధతో నేర్చుకుంటున్నారు. - శ్రీలత కుట్టు శిక్షకురాలు, చిట్యాల

మహిళలు ఆర్థికాభివృద్ధి సాధించాలి

- ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్

కురవి: మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని, ఆర్థికంగా అభివృద్ధి సాధించాలని డోర్నకల్ ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో రూ.68లక్షల వ్యయంతో నిర్మించిన స్త్రీ శక్తి నూతన భవనాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ భవనానికి ఇంకా రూ.10లక్షలు మంజూరు కావాలని అడుగుతున్నారని, వెంటనే మంజూరు చేయిస్తానన్నారు. ఆత్మీయ సమ్మేళనానికి మహిళలు అధిక సంఖ్యలో రావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎంపీపీ పద్మావతిరవినాయక్, వైస్‌ఎంపీపీ నర్సయ్య, సర్పంచ్ నూతక్కిపద్మనర్సింహరావు, ఎంపీటీసీ భాస్కర్, అలేఖ్య, చైర్మన్ గోవర్ధన్‌రెడ్డి, వెంకటరెడ్డి, తోటలాలయ్య, ఏపీడీ వెంకట్, డీపీఎం చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటికి వెళ్లి పిలవాలి

మండలంలోని అయ్యగారిపల్లి గ్రామంలో కురవి, సీరోలు మండలాలకు చెందిన ముఖ్య నాయకులతో ఎమ్మెల్యే సన్నాహక సమావేశం నిర్వహించారు.



కురవి: స్త్రీశక్తి భవనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

కురవి మండలంలో 5వ తేదీన, సీరోలు మండలంలో 7వ తేదీన ఆత్మీయ సమ్మేళనాలు జరుగుతాయని వివరించారు. ప్రతీ ఇంటికి వెళ్లి ప్రజలను రమ్మని పిలవాలని సూచించారు.

బీఆర్‌ఎస్‌లో చేరిక

చిన్నగూడూరు: మండలంలోని ఉగ్గంపల్లిలో ఎమ్మెల్యే స్వగృహంలో మరిపెడ మండలం గుండెపూడి గ్రామానికి చెందిన వివిధ పార్టీల నుంచి 100 కుటుంబాలు ఎమ్మెల్యే రెడ్యానాయక్ సమక్షంలో బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్‌రావు, సర్పంచ్ కిషన్‌రెడ్డి, గ్రామపార్టీ అధ్యక్షుడు రామ్మూర్తి, ఎంపీటీసీ రంజిత చిరంజీవి ఉన్నారు.

జీపీ సిబ్బందికి ఘన సన్మానం



దోర్నకల్: పాండునాయక్‌ను సన్మానిస్తున్న కలెక్టర్, అడిషనల్ కలెక్టర్



కేసముద్రం: అమీనాపురంలో జీపీ సిబ్బందిని సన్మానిస్తున్న సర్పంచ్

దోర్నకల్: రాష్ట్రస్థాయిలో నీటి సమృద్ధి విభాగంలో ఉత్తమ పంచాయతీ అవార్డు అందుకున్న సర్పంచ్ పాండునాయక్, కార్యదర్శి సంపత్ కలెక్టర్ కె.శశాంక, అడిషనల్ కలెక్టర్ అభిలాష అభినవ్‌ను శనివారం జిల్లా కేంద్రంలోని కలెక్టర్ చాంబర్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా ఇద్దరిని వారు శాలువతో సన్మానించారు. కార్యక్రమంలో జెడ్పీ సీఈఓ రమాదేవి, డీఆర్‌డీఓ సన్యాసయ్య, డీపీఓ ధన్‌సింగ్, జిల్లా వ్యవసాయ అధికారి ఛత్రునాయక్, ఎంపీడీఓ అపర్ణ, ఎంపీఓ మున్వర్‌బేగ్ పాల్గొన్నారు.

కేసముద్రం: మండలంలోని అమీనాపురం గ్రామ పంచాయతీలో జీపీ సిబ్బందిని శనివారం సర్పంచ్ పురం రాజమణి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. దీన్‌దయాల్ ఉపాధ్యాయ పంచాయితీ సతత్ వికాస్ పురస్కారంలో భాగంగా, పచ్చదనం, పారిశుద్ధ్య కింద జిల్లాస్థాయిలో అమీనాపురం జీపీకి రెండవ స్థానం దక్కడం సంతోషంగా ఉందన్నారు. అనంతరం జీపీ సిబ్బందిని ఘనంగా సన్మానించి, గ్రూప్ అవార్డు కింద రూ.5వేలు, దుస్తువులను సర్పంచ్ అందజేశారు. కార్యక్రమంలో కార్యదర్శి శిరీష, వార్డు సభ్యులు వార్డుసభ్యులు యాకుబ్‌రెడ్డి, భాస్కర్, యాకమ్మ, మంగమ్మ, స్వరూప, తదితరులు పాల్గొన్నారు.

దరఖాస్తు చేసుకోవాలి

మహబూబాబాద్: జీఓ 58, 59 కింద అర్హులైన వారందరు ఈనెల 1నుంచి 31వరకు ప్రభుత్వం గడువు ఇచ్చిందని ఈ లోపు దరఖాస్తులు చేసుకోవాలని తహసీల్దార్ నాగభవాణి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. మీసేవ కేంద్రాలల్లో దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు.

కల్యాణలక్ష్మి చెక్కు పంపిణీ

పెద్దవంగర: మండలంలోని రాజ్‌మాన్ సింగ్ తండాలో గుగులోత్ బిచ్చాలికి మంజూరైన కల్యాణ లక్ష్మి చెక్కును ఆర్ఐ లస్కర్‌తో కలిసి సర్పంచ్ గుగులోత్ పటేల్ నాయక్ పంపిణీ చేశాడు.

పెంచిన ధరలు తగ్గించాలి

నెహ్రూసెంటర్: దేశవ్యాప్తంగా నిత్యావసర ధరలు, టోల్ ట్యాక్స్‌ల ధరల పెంపును వెంటనే తగ్గించాలని సీపీఐ (ఎంఎల్) ప్రజాపంథా ఉమ్మడి జిల్లా కార్యదర్శి చిన్న చంద్రన్న శనివారం అన్నారు. ప్రజలను ఆర్థికంగా కేంద్ర ప్రభుత్వం ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు.

వెంచర్ల కంచె తొలగింపు

నెల్లికుదురు: మండలంలోని కాశ్యతండా గ్రామ పంచాయతీ పరిధిలో ఎలాంటి అనుమతులు లేకుండా ఏర్పాటు చేసిన వెంచర్ల కంచెను గ్రామ పంచాయతీ సిబ్బంది ద్వారా తొలగించినట్లు ఎంపీఓ పార్థసారథి శనివారం తెలిపారు. అక్రమంగా వెలసిన వెంచర్లలో ప్లాట్లు కొనుగోలు చేయొద్దని సూచించారు.

క్రైం కార్నర్..

పలువురి రిమాండ్

మహబూబాబాద్ రూరల్: ప్రభుత్వ భూమిలో గుడిసెలు వేసిన ఘటనలో నమోదైన కేసులో భాగంగా విచారణ అనంతరం ఇద్దరు సీపీఎం నేతలు బానోత్ సీతారాం, రావుల రాజును అరెస్ట్ చేసి రిమాండ్ తరలించామని టౌన్ సీఐ వై.సతీష్ శనివారం తెలిపారు. జిల్లా కేంద్రంలోని పత్తిపాకలో కట్ల తేజ అనే వ్యక్తిపై దాడిచేసి తలపై తీవ్రంగా గాయపర్చిన కంచర్ల మురళీ, కంచర్ల చంటి అనే ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు చేసి విచారణ అనంతరం రిమాండ్ తరలించామని సీఐ సతీష్ తెలిపారు.

ఉద్యోగిపై దాడి చేసిన వ్యక్తి..

తొర్రూరు: ఆర్టీసీ ఉద్యోగిపై దాడి చేసిన ఘటనలో వ్యక్తిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించిన ఘటన శనివారం స్థానిక పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. అదనపు ఎస్సై లింగారెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. స్థానిక ఆర్టీసీ బస్టాండ్ ఎదుట పార్కింగ్ చేస్తున్న యువకున్ని వారించినందుకు ఆర్టీసీ డిపోలో ఏడీసీగా పని చేసే ధర్మారపు రాములుపై సదరు వ్యక్తి దాడికి పాల్పడ్డాడు. ఉద్యోగి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేయగా దాడి చేసిన వ్యక్తి మండలంలోని మడిపల్లి గ్రామానికి చెందిన మల్లేష్‌గా గుర్తించారు. నిందితుడిపై కేసు నమోదు చేసి కోర్టులో హాజరుపర్చారు. అనంతరం రిమాండ్‌కు తరలించారు.

రెండు ఇసుక ట్రాక్టర్ల సీజ్

నెల్లికుదురు: మండలంలోని బ్రాహ్మణకొత్తపల్లి గ్రామ శివారు ఆకేరు వాగులోంచి ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక లోడుతో వెళ్తున్న రెండు ఇసుక ట్రాక్టర్లను పట్టుకున్నట్లు ఎస్సై క్రాంతికిరణ్ తెలిపారు. ట్రాక్టర్లను సీజ్ చేసి నిదానంపల్లి ప్రవీణ్, కర్నె సాయికుమార్‌పై కేసు నమోదు చేసినట్లు వివరించారు.

ట్రాన్స్‌ఫార్మర్ కాపర్ వైరు చోరీ



గార్ల: మండలంలోని గోపాలపురం పంచాయతీ దాక్యాతండాలో శుక్రవారం అర్ధరాత్రి గుర్తు తెలియని వ్యక్తులు విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను పగలగొట్టి అందులోని విలువైన కాపర్ వైరు, ఆయిల్‌ను ఎత్తుకెళ్లినట్లు విద్యుత్ ఏఈ మహేంద్రబాబు తెలిపారు. వాటి విలువ రూ.50వేలు ఉంటుందని పేర్కొన్నారు. స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు ఏఈ వెల్లడించారు. ఎస్సై బానోత్ వెంకన్న సంఘటన స్థలాన్ని పరిశీలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

సర్వే విభాగం డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ మృతి



కిషన్‌లాల్ (ఫైల్)

గార్ల: మండలంలోని అంజనాపురం గ్రామానికి చెందిన సర్వే విభాగంలో డిప్యూటీ ఇన్‌స్పెక్టర్‌గా పనిచేస్తున్న బానోత్ కిషన్‌లాల్ శనివారం హఠాన్మరణం పొందారు. జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో పనిచేస్తున్న ఆయన గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ ఆరోగ్యం విషమించడంతో, శనివారం హైదరాబాద్ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించి వైద్యం చేయిస్తుండగా మృతి చెందాడు. మృతుడికి భార్య ఇద్దరు సంతానం ఉన్నారు.

కించపరిచే సన్నివేశాలను తొలగించాలి

నెహ్రూసెంటర్: అంగన్‌వాడీలను కించపరిచే విధంగా దసరా సినిమాలో ఉన్న సన్నివేశాలను తొలగించాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఆకుల రాజు, అంగన్‌వాడీ టీచర్స్, హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బెస్త సంపూర్ణ, గుగులోత్ సరోజ అన్నారు. జిల్లా కేంద్రంలోని సినిమా థియేటర్ ఎదుట సీఐటీయూ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. అంగన్‌వాడీలను కోడిగుడ్ల దొంగలుగా చిత్రీకరించడం సరికాదన్నారు. కార్యక్రమంలో స్నేహబిందు, సుజాత, శివకుమారి, నజ్మా, రజియాబేగం, స్వరూపారాణి పాల్గొన్నారు.



నిరసన తెలుపుతున్న అంగన్‌వాడీ టీచర్లు


'పది' పరీక్ష కేంద్రాల తనిఖీ

గూడూరు కేసముద్రం కొత్తగూడ: ఈనెల 3నుంచి జరగనున్న పదో తరగతి పరీక్ష కేంద్రాలను కేంద్రాలను ఎంఈఓ శ్రీదేవి తనిఖీ చేశారు. గూడూర మండలంలోని 14 విద్యా సంస్థల నుంచి బాలికలు 252 మంది, బాలురు 254 మంది కలిపి మొత్తం 506 మంది, కేసముద్రం కేసముద్రం, ఇనుగుర్తి మండలాల్లో 5పరీక్ష కేంద్రాల్లో మొత్తం 717 మంది విద్యార్థులు, కొత్తగూడ మండలం తొమ్మిది పాఠశాలల నుంచి 72 మంది బాలురు, 176 మంది బాలికలు, గంగారం మండలంలోని 4పాఠశాలల నుంచి 14మంది బాలురు, 79 బాలికలు పరీక్షలు రాస్తున్నట్లు ఆమె తెలిపారు.

గార్ల: 10 వ తరగతి పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఎంఈఓ బి. పూల్‌చంద్ శనివారం వెల్లడించారు. గార్లలో 2పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

పెండింగ్ బిల్లులు పూర్తి చేయాలి

మహబూబాబాద్ అర్బన్: గత ఆర్థిక సంవత్సరంలో ఉపాధ్యాయులకు సంబంధించిన ఎన్నో బిల్లులు మార్చి 31వరకు కూడా పూర్తి చేయలేదని, వెంటనే పూర్తి చేయాలని టీపీ యూఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సురేష్ అన్నారు. జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేట్ పాఠశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో సురేష్ మాట్లాడారు. కార్యక్రమంలో రాష్ట్ర మహిళా కన్వీనర్ వాణి దేవి, జిల్లా ప్రధాన కార్యదర్శి గుడిబోయిన గోపికృష్ణ, జిల్లా ఉపాధ్యక్షుడు జీవిలికపల్లి నరహరి, రాగి సోమనర్సయ్య, వెంకటాచార్యులు, కోశాధికారి బాలరాజు, జిల్లా మహిళా అధ్యక్షురాలు నవత, తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న సురేష్

సంక్షిప్త సమాచారం

నీటి సమస్య రాకుండా చూడాలి

నర్సింహులపేట: వేసవిలో మండలంలోని గ్రామాల్లో నీటి సమస్య రాకుండా చూడాలని, పరిశుభ్రత కోసం నెలకు మూడుసార్లు ట్యాంకులు శుభ్రం చేయాలని ఎంపీఓ సోమ్‌లాల్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో పంచాయతీ కార్యదర్శులతో మాట్లాడారు.

క్షీరాభిషేకం

బయ్యారం: మండలంలోని మొట్లతిమ్మాపురం రహదారిపై ఉన్న వట్టివాగుపై బ్రిడ్జి నిర్మాణానికి నిధులు విడుదల చేయడంపై హర్షిస్తూ శనివారం మొట్లతిమ్మాపురం వాసులు సీఎం కేసీఆర్, మంత్రి సత్యవతిరాథోడ్‌ల చిత్రపటాలకు క్షీరాభిషేకం నిర్వహించారు. కార్యక్రమంలో జెడ్పీ చైర్‌పర్సన్ బిందు, సొసైటీ చైర్మన్ మధుకర్‌రెడ్డి, సర్పంచ్ స్వరూప, పాల్గొన్నారు.

పంటల పరిశీలన

నర్సింహులపేట: మండలంలోని బక్కతండా గ్రామ పంచాయతీ పరిధిలో శనివారం అకాల వర్షంతో నష్టపోయిన పంటలను మండల ప్రత్యేకాధికారి నర్సింగరావు పరిశీలించారు. కార్యక్రమంలో తహసీల్దార్ వివేక్, ఎంపీడీఓ సత్యనారాయణరెడ్డి, ఏఈఓ రామకృష్ణ పాల్గొన్నారు.

ఫీల్డ్ అసిస్టెంట్‌పై దాడి అమానుషం

చిన్నగూడూరు: మండలంలోని గుండంరాజుపల్లి గ్రామానికి చెందిన ఫీల్డ్ అసిస్టెంట్ శంకర్ నారాయణపై దాడిని ఖండిస్తూ గౌడ సంఘం ఆధ్వర్యంలో శనివారం నిరసన తెలిపారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు నర్సయ్య, ఉపాధ్యక్షుడు వెంకన్న, గౌడ సంఘం బాధ్యులు, తదితరులు పాల్గొన్నారు.

పాల ధరలు పెంచడం హర్షణీయం

తొర్రూరు రూరల్: విజయ డెయిరీలో పాల ధరల పెంపు హర్షణీయమని స్థానిక విజయ డెయిరీ చైర్మన్ రాసాల సమ్మయ్య, మేనేజర్ బి.వెంకటనారాయణలు తెలిపారు. శనివారం మండలంలోని వెలికట్ట శివారు పాలకేంద్రంలో పాల ఉత్పత్తిదారుల సమావేశం నిర్వహించారు. విజయ డెయిరీలో పాలు పోసే రైతుల ప్రయోజనార్థం సంస్థ ధరలు పెంచడం ఆహ్వానించదగిందన్నారు. సమావేశంలో డెయిరీ ప్రతినిధులు రమేష్, చంద్రమౌళి, అశోక్ పాల్గొన్నారు.

మెడిసిన్ ధరలను తగ్గించాలి

తొర్రూరు: కేంద్ర ప్రభుత్వం పెంచిన మెడిసిన్ ధరలను తగ్గించాలని ప్రజాపంథా ఉమ్మడి జిల్లా నాయకుడు కొత్తపల్లి రవి అన్నారు. శనివారం ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రాణాంతక వ్యాధుల నిరోధక మందుల ధరలు పెంచడం సరికాదన్నారు. కార్యక్రమంలో డివిజన్ కార్యదర్శి వీరన్న, సబ్ డివిజన్ కార్యదర్శి నవీన్, నాయకులు యాకన్న, రాములు, అనిల్, దేవేందర్ పాల్గొన్నారు.

విద్యార్థినికి నగదు పురస్కారం

దోర్నకల్: ఇటీవల సెయింట్ అగ్నేస్ పాఠశాలలో నిర్వహించిన మండలస్థాయి టాలెంట్ టెస్ట్‌లో 10వ తరగతి విద్యార్థిని నల్లబెల్లి కృతిక ప్రథమ స్థానం సాధించింది. శనివారం ఎస్ఎఫ్ఐ మండల కన్వీనర్ వీరబాబు రూ.2వేల నగదు పురస్కారం అందించి సన్మానించారు. కరస్పాండెంట్ ఆంటోని, ప్రిన్సిపాల్ హెలెన్‌రాణి పాల్గొన్నారు.

అంబేడ్కర్ విగ్రహానికి వినతి



గార్ల: రాహుల్‌గాంధీపై అనర్హత వేటు వేయడాన్ని నిరసిస్తూ శనివారం గార్లలోని అంబేడ్కర్ విగ్రహానికి కాంగ్రెస్ నాయకులు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు దనియాకుల రామారావు, నాగేశ్వరరావు, బాలునాయక్, తదితరులు పాల్గొన్నారు.

బాల్యమిత్రుడికి ఆర్థికసాయం

మరిపెడ రూరల్: ఎల్లంపేట రెవెన్యూ పరిధిలోని లక్ష్మాతండాకు చెందిన బానోతు లింగమూర్తి రెండు కిడ్నీలు చెడిపోయి మంచానికే పరిమితమయ్యాడు. శనివారం బాధితుడికి బాల్య మిత్రులు రూ.20వేల ఆర్థికసాయం అందించారు.

వందశాతం పన్నులు వసూలు

దోర్నకల్: డోర్నకల్ మండలంలోని ముప్పై గ్రామపంచాయతీలలో వందశాతం ఇంటి పన్నులు వసూలు చేసినట్లు ఎంపీఓ మీర్జా మున్వర్‌బేగ్ శనివారం తెలిపారు. పన్నుల వసూళ్లలో డోర్నకల్ జిల్లాలో ప్రథమ స్థానంలో నిలవడంపై ఎంపీఓ హర్షం వ్యక్తం చేశారు.

త్వరలో ప్రభుత్వ కార్యాలయాల నిర్మాణం

పెద్దవంగర: ప్రజలకు అన్ని సౌకర్యాలు కల్పించడానికి ప్రత్యేక చొరవ తీసుకుంటానని, మండలంలోని ప్రభుత్వ కార్యాలయాలకు దాతలు ఇచ్చిన భూమిలో నిర్మాణాలు చేపడతానని మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు హామీ ఇచ్చారు. హైదరాబాద్‌లో మంత్రి నివాసంలో శనివారం మండల ముఖ్య నాయకులు కలిశారు. మంత్రిని కలిసిన వారిలో చైర్మన్ రామచంద్రయ్య శర్మ, నెహ్రు నాయక్, సోమనర్సింహరెడ్డి, యాదగిరి రావు, వెంకట్రామయ్య, రవి, తదితరులు ఉన్నారు.

కొనసాగుతున్న శిక్షణ

చిన్నగూడూరు: స్వచ్ఛ భారత్ మిషన్ గ్రామీణ్ ఫేజ్–2 మూడు రోజుల శిక్షణ కార్యక్రమంలో భాగంగా రెండో రోజు శనివారం మేగ్యా తండా గ్రామ పంచాయతీలో కొనసాగింది. కార్యక్రమంలో ఎంపీడీఓ శ్యాంసుందర్, ఎంపీఓ యాకయ్య, సర్పంచ్ జ్యోతి, తదితరులు ఉన్నారు.

విద్యార్థుల పూజలు

దోర్నకల్: స్థానిక బ్యాంక్‌స్ట్రీట్ వెంకటేశ్వరాలయంలో శనివారం పలు పాఠశాలలకు చెందిన పదో తరగతి విద్యార్థులు హాల్‌టికెట్లతో వచ్చి పూజలు నిర్వహించారు.

వాహన నిబంధనలపై అవగాహన

గూడూరు: నిబంధనలకు విరుద్ధంగా పరిమితికి మించి ఆటోలలో ప్రయాణికులను ఎక్కించుకొని ఇబ్బందులు పడరాదని ఎస్సై రాణాప్రతాప్ అన్నారు. మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌లో శనివారం మండల కేంద్రంలోని ఆటో యూనియన్ డ్రైవర్లకు అవగాహన కల్పించారు.

పెండింగ్ పనులు పూర్తి చేయాలి

పెద్దవంగర: కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయ భవన నిర్మాణం పెండింగ్ పనులను పూర్తి చేయాలని మండల ప్రత్యేక అధికారి ఖుర్షీద్, ఎంపీడీఓ వేణుగోపాల్ రెడ్డి అన్నారు. మండలంలోని చిన్నవంగర గ్రామంలో నిర్మాణంలో ఉన్న కేజీబీవీ భవన పనులను ప్రిన్సిపాల్ స్రవంతితో కలిసి పరిశీలించారు. ఏఈ అశోక్ పాల్గొన్నారు.

నిస్వార్థ ప్రజాసేవకుడు మంగపతిరావు

గార్ల: ఐతపు మంగపతిరావు ఆయశసాధన కోసం ప్రతీ ఒక్కరూ కృషిచేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కందునూరి శ్రీనివాసరావు అన్నారు. శనివారం మంగపతిరావు వర్ధంతి సందర్భంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో హరి, వీరస్వామి, పెద్దవెంకటేశ్వర్లు, సత్యవతి, గోవింద్, ఎల్లయ్య, రామకృష్ణ, పాల్గొన్నారు.

పోషకాహారంతో రోగ నిరోధక శక్తి

గార్ల: గర్భిణులు పోషక విలువలతో కూడిన ఆహారం తినడం ద్వారా పుట్టబోయే బిడ్డకు రోగ నిరోధక శక్తి పెంపొందుతుందని ఐసీడీఎస్ సీడీపీఓ ఎల్లమ్మ సూచించారు. పోషణ పక్షోత్సవాలను పురస్కరించుకొని శనివారం గార్ల రైతువేదిక భవనంలో జరిగిన కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. అనంతరం గర్భిణుకుల సీమంతాలు, పిల్లలకు అక్షరాభ్యాసం కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ అజ్మీర బన్సీలాల్, సూపర్‌వైజర్ శారద, ఏఎన్‌ఎంలు లలిత, మాధవి, జ్యోస్న, ఆశవర్కర్లు, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

పోషకాహారంతో ఆరోగ్యం

గూడూరు: ప్రభుత్వం అందిస్తున్న పోషకాహారం, చిరుధాన్యాలతో సంపూర్ణ ఆరోగ్యం సిద్దిస్తుందని సీడీపీఓ నీలోఫర్ అజ్మీ అన్నారు. మండలంలోని బ్రాహ్మణపల్లి కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయంలో శనివారం చిరుధాన్యాల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మేడ వసంత, అంగన్‌వాడీ సూపర్‌వైజర్ కళావతి, టీచర్లు, బాలికలు పాల్గొన్నారు.

సామూహిక సీమంతాలు

కేసముద్రం: మండలంలోని రంగాపురం గ్రామంలోని అంగన్‌వాడీ సెంటర్‌లో గర్భిణిలకు సీమంతాలు చేశారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ దుర్గా, సర్పంచ్ రాములు, ఎంపీటీసీ పార్వతి పాల్గొన్నారు.

దోర్నకల్: మండలంలోని గొల్లచర్ల, లింబ్యాతండా, హూన్యాతండా గ్రామపంచాయతీ పరిధిలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో మహిళా శిశు వారోత్సవాలు నిర్వహించారు. కార్యక్రమంలో కార్యక్రమంలో పీహెచ్‌సీ వైద్యుడు సూర్యప్రకాష్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ వెంకటరమణ, అంగన్‌వాడీ కార్యకర్తలు జయమ్మ, సంధ్యాకుమారి, తదితరులు పాల్గొన్నారు.



గార్ల: సీమంతాలు నిర్వహిస్తున్న సీడీపీఓ, సర్పంచ్



కేసముద్రం: రంగాపురంలో..

'చలో ఢిల్లీ' విజయవంతం చేయాలి

నెహ్రూసెంటర్: ప్రజలపై పన్నుల భారం మోపుతూ, కార్పొరేట్ శక్తులకు రాయితీలు ఇస్తున్న కేంద్ర ప్రభుత్వ ప్రజా, కార్మిక, కర్షక వ్యతిరేక విధానాలపై ఈనెల 5న ఢిల్లీ జరిగే మజ్దూర్ కిసాన్ సంఘర్ష్ ర్యాలీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్ పిలుపునిచ్చారు. సంఘం ఆధ్వర్యంలో చలో ఢిల్లీ కార్యక్రమంపై ప్రచారాన్ని శనివారం నిర్వమించారు. కార్యక్రమంలో సమ్మెట రాజమౌళి, పుష్ప, సుకన్య, ఉప్పలయ్య, తదితరులు పాల్గొన్నారు.

కురవి: ఈనెల 5వ తేదీన చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సీఐటీయూ మండల కార్యదర్శి పోతుగంటి మల్లయ్య పిలుపునిచ్చారు. శనివారం ఆయన మాట్లాడుతూ.. కార్మిక, కర్షక, రైతు సంఘాల ఆధ్వర్యంలో ఢిల్లీలో మహాధర్నా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సుధాకర్, మల్లయ్య, ముత్తయ్య, శ్రీను, సుందర్, యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.